# అభివృద్ధిని చూసి ఓటేయండి

**ముస్లింల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి ❖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

బేగంపేట్, అక్టోబర్ 30: అభివృద్ధిలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని సనత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్టలో జల్సా ఏ హామ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2014కు ముందు నల్లగుట్ట ప్రాంతంలో అనేక సమస్యలు ఉండేవని, తాను వచ్చిన తర్వాత రోడ్లు, డ్రైనేజీ తదితర అన్ని సమస్యలను పరిష్కరించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. పేదింటి ఆడపడుచుల పెండ్లికి షాదీ ముబారక్ పథకం కింద దేశంలో ఎక్కడా లేని విధంగా లక్ష నూట పదహార్లు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. అలాగే మజీద్‌లలో ఉండే మౌజంలకు గౌరవ వేతనాన్ని అందజేస్తున్నామని చెప్పారు. పేద ముస్లింలు పండగలను గొప్పగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రంజాన్ సందర్భంగా నూతన వస్త్రాలతో కూడిన గిఫ్ట్ ప్యాక్‌లను ప్రభుత్వం అందజేస్తున్నదనే విషయాన్ని గుర్తు చేశారు. మిగతా పార్టీలలాగా తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, అబ్దుల్ రహ్మాన్, దావూద్, యాసిన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై చేరికలు

**మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహిన్‌నగర్‌లో
మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

బడంగ్‌పేట్, అక్టోబర్ 30: అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహిన్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్ పార్టీ విజయానికి దోహద పడుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకు అందుతున్నాయని చెప్పారు. పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించబడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతి పక్ష పార్టీలకు స్థానం లేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో చేరికల పర్వం



పద్మారావు గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

సికింద్రాబాద్, అక్టోబర్ 30: నియోజకవర్గ ప్రజల ఆదరణ చూస్తుంటే భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. సోమవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ముందుగా డీబీఆర్ లైన్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, సికింద్రాబాద్ కార్పొరేటర్లు హేమ, శైలజ, సునీత, ప్రసన్నలక్ష్మి, పద్మారావు తనయులు కిశోర్‌గౌడ్, కిరణ్‌గౌడ్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్రగౌడ్‌లతో కలిసి ప్రచారం నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ సమక్షంలో అడ్డగుట్ట, మెట్టుగూడకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**ఎల్బీ నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



వీఎం హోం వాకర్స్‌ను కలిసి అభివృద్ధికి ఓటు వేయాలని కోరుతున్న
ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 30: ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సరూర్‌నగర్‌లోని వీఎంహోం వాకర్స్‌ను కలిసి ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... వందల కోట్లతో ఎల్బీనగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టామని, అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంహోం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బేర బాలకిషన్, గడ్డిఅన్నారం బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త ఆనంద్‌కుమార్ గౌడ్, ఐలయ్య యాదవ్, కబీర్‌దాస్, నర్సింగ్ గౌడ్, గిరి గౌడ్, జేపీ, కేసీరెడ్డి, శశిధర్‌రెడ్డి, ధనంజయ నేత, నాగేశ్ గుప్త, తిరుమల్‌రావు, హైమావతి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

**ప్రచారంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**



బీజేపీ నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న
ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, తదితరులు

అంబర్‌పేట/ కాచిగూడ, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని బీఆర్ఎస్ అంబర్‌పేట అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని భద్రుకాలేన్, చప్పల్‌బజార్ తదితర ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో పత్రాన్ని అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జీహెచ్‌ఎంసీ ద్వారా గడిచిన నాలుగున్న రేండ్లలో రూ.130 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరూ నవంబర్ 30న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను గడప గడపకు క్షుణ్ణంగా వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకుడు బి.కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో కాచిగూడ డివిజన్‌కు చెందిన జి.పాండురంగరావు, వసంత్, జయకాంత్‌తో పాటు 120 మంది బీజేపీ నాయకులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర భీష్మదేవ్, భీమాగౌని కృష్ణాగౌడ్, ప్రతిభ,పాట్కూరి శ్రీనివాస్, మహేశ్‌యాదవ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

## జూబ్లీహిల్స్‌లో మాగంటి ప్రచార హోరు..

ఎర్రగడ్డ, అక్టోబర్ 30 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారానికి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. సోమవారం ఎర్రగడ్డ డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రచారం సందర్భంగా వీధులన్నీ గులాబీమయంగా మారాయి. మైనార్టీలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే వెంట ప్రచారంలో పాల్గొన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఇదే విధంగా కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలిచి హ్యాట్రిక్ విజయాన్ని తెచ్చి పెట్టాలని ఎమ్మెల్యే గోపీనాథ్ పిలుపునిచ్చారు. అలాగే జూబ్లీహిల్స్ అభివృద్ధికి పాటు పడుతున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చే నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. డివిజన్ అధ్యక్షుడు సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషీ, పల్లవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారు

- **ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**
- **బీఆర్ఎస్‌లో 100 మంది చేరిక**



ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో
బీఆర్ఎస్ పార్టీలో చేరిన చర్లపల్లి డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు

ఉప్పల్ / చర్లపల్లి, అక్టోబర్ 30 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కడియాల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 100 మంది నాయకులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బీఆర్ఎస్‌పార్టీ నాయకుడు పూడూరి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పండ్ల కిషన్ గౌడ్, బిక్కు, దయానంద్ సమక్షంలో ఉప్పల్ సాయి బాబా కాలనీ అధ్యక్షుడు తిరునగరి అనిల్‌కుమార్, కమల్, విజయపురి కాలనీవాసులు గొటికె రవీందర్ రెడ్డి, చంద్ర, తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. చర్లపల్లి డివిజన్‌కు చెందిన కడియాల అనిల్‌కుమార్, దర్శనం బాలకృష్ణ, శ్రావణ్, రాజు, భానుప్రకాశ్, కిరణ్, నాగరాజు, ఆర్‌కే.వంశీ, శివ, కే.శివ, ప్రకాశ్, పల్లవ్, ప్రభు, ఆఫాన్, డీ.వంశీ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, నర్సింహ, యాదగిరి, రాజేశ్వర్‌రెడ్డి, నర్సింహ వంశరాజు, లక్ష్మయ్య, సోమయ్య, పాల్గొన్నారు.